TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 16 బుధవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

ట్రంప్ కూడా మా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్

- తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు సక్సెస్ అయ్యాయన్న డీకే శివకుమార్
- కర్ణాటక మోడల్ ను రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలు అనుసరించాయన్న సీఎం

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ గ్యారెంటీ పథకాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొం దాయని, చివరికి అమెరికా అధ్య క్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా తమ పథ కాలనే కాపీ కొడుతున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యా నించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు బ్లాక్‌బస్టర్ విజయం సాధించాయని అన్నారు.

వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 12వార్త దీపిక న్యూస్ :

వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్య మంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సి పల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలం గాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అంది స్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముంద స్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచిం చారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి.

పరస్పర సున్నితత్వం పాటించాలి..!

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్య క్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పర స్పరం ఆందోళనలను అర్థం చేసు కుని, సున్నితత్వంతో వ్యవహ రించా ల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ...మిగతా 2 లో...



మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి: బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు

- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,...

- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి
- పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ
- సీఎం రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని వ్యాఖ్య
- ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి
- పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన



కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. ...మిగతా 2 లో...

దేశం నుంచి ఆశించడమే కాదు..

సేవ్ చేయండి

- జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్
- దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్
- యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి
- ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య
- తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రిద



దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయ గలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువ త ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
...మిగతా 2 లో...

22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది: రఘునందన్ రావు

- లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.

నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు

దాడి చేశారు..!

- సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్
- పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్
- రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు



హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసు గులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ...మిగతా 2 లో...

ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

కాంగ్రెస్ ఓటమి ఖాయం

- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ
- పీఆర్సీ, డీఏలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపణ



ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టు కున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యా యుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళ వారం నిర్వ హించిన సదస్సులో ఆమె మాట్లా డారు. ఉద్యోగులు, ఉపాధ్యా యుల ను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బం దులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోం దని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513 వార్త దీపిక

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

సంగారెడ్డి సెప్టెంబర్ 14, వార్త దీపిక న్యూస్ :

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పుష్పాలు సమర్పించి ఆశీర్వాదం పొందారు. ముందుగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలుగాలని భగవంతుని ప్రార్థించారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, చింతా సాయినాథ్, కొండల్ రెడ్డి, విఠల్ , జీవీ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు , శ్రవణ్ రెడ్డి, హరి ప్రసాద్, రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకున్ని పూజిద్దాం..!

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

హనుమకొండ, సెప్టెంబర్ 14, వార్త దీపిక న్యూస్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి, ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పండుగల సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా చెరువులు, కాలువలు, నదులు వంటి జలవనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. మట్టి వినాయకున్ని పూజిద్దామని, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం మనందరి సామాజిక బాధ్యతని అన్నారు. వినాయక చవితి సందర్భంగా



ప్రజలందరికీ దాస్యం వినయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలుపుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

పూజలందుకున్న వినాయకుడు







సంగారెడ్డి, సెప్టెంబర్ 14, వార్త దీపిక న్యూస్ :

చైతన్య యువజన సగం ఆధ్వర్యంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ గౌడ్, పవన్, అంజగౌడ్, హనుమంతు గౌడ్, చైతన్య యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో భక్తులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలను ప్రసాదించాలని, రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



గాంధీ భవన్ లో ఘనంగా వినాయక చవితి పండుగ వేడుకలు

హైదరాబాద్, సెప్టెంబర్ 14, వార్త దీపిక న్యూస్ :

గాంధి భవన్ లో వినాయక చవితి పర్వదినోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ సందర్భంగా ఏఐసీసీ నాయకులు మానిక్ రావ్ ఠాక్రే కూడా ఉన్నారు.



వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

మొదటిపేజీ తరువాయి

దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

కాంగ్రెస్ ఓటమి ఖాయం

మొదటిపేజీ తరువాయి

తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు.విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు.ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

నేడు అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

వార్త దీపిక న్యూస్ :

అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం (అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం) ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటుచేసింది. సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని 1987లో మాంట్రియల్ ప్రొటోకాల్ (ఓజోన్ పొర క్షీణతపై జరిపిన పరిశోధన) సంస్థ తెలిపింది. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాల నియంత్రణకు గాను రూపొందించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌పై ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 1987, సెప్టెంబర్ 16న సంతకాలు చేశాయి. ఆ తరువాత 1994, సెప్టెంబర్ 16న మరో సమావేశం జరిపి, ఓజోన్ క్షీణతను అరికట్టాలని నిర్ణయించారు. దాంతో ప్రతి సంవత్సం సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరపాలని నిర్ణయించబడింది. పర్యావరణ మార్పులపై, ఓజోన్ పొర క్షీణతపై ప్రజలకు అవగాహన కల్పించడం.అన్ని దేశాల ప్రభుత్వాలు మాంట్రియల్ ప్రొటోకాల్‌ను మరింత సమర్థంగా అమలుచేసి 2050 సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కు ముందున్నస్థాయికి తేవడం,అడవుల నరికివేతను పూర్తిగా నిలిపివేయడం,మొక్కలను పెంచడం,యంత్రాల నుంచి వినాశకర వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణ చర్యలు చేపట్టడం ఇలాంటి కార్యక్రమాలు చేపడతారు.

22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది: రఘునందన్ రావు

న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

దేశం నుంచి ఆశించడమే కాదు..

సేవ్ చేయండి

మొదటిపేజీ తరువాయి

"యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

పరస్పర సున్నితత్వం పాటించాలి..!

ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

TGTEL/26/A5513 వార్త దీపిక

జిల్లా పోలీసు కార్యాలయంలో పూజలందుకున్న గణనాథుడు





ప్రజా రక్షణలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 15, వార్త దీపిక న్యూస్ :

జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథునికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, దంపతులు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పుష్పాలు, పండ్లు సమర్పించి, ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు గణేశుడు జిల్లా ప్రజలందరికీ, పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, వారు చేపట్టే ప్రతి కార్యం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసులు నిరంతరం ప్రజల రక్షణ కోసం అంకితభావం తో విధులు నిర్వహిస్తున్నారని, వారి కర్తవ్య నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు, విఘ్నాలు ఎదురుకాకుండా ధైర్యం, శక్తి, మానసిక ప్రశాంతత ప్రసాదించాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు నెలకొనేలా మహాగణపతి ఆశీస్సులు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు పేర్కొన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర సోదరభావం, ఐక్యతతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ నరేందర్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, ఇన్స్పెక్టర్స్ రామకృష్ణ రెడ్డి, రాము నాయుడు, మహేష్ గౌడ్, నాయిముద్దీన్, సుమన్ కుమార్, ఆర్ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, పోలీస్ అస్సోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్, ఆర్ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు నూతన సర్వాజనికా కమిటీ ఎన్నిక

ఐక్యత, సోదర భావంతో ఉత్సవాలు నిర్వహించాలి

మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

జహీరాబాద్ సెప్టెంబర్ 14, వార్త దీపిక న్యూస్ :

జహీరాబాద్ పట్టణంలో రేపటినుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నూతన సర్వాజనికా గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, ప్రజల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. లినూతన సర్వాజనిక కమిటీ అధ్యక్షుడిగా సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తులసీదాస్ గుప్తా, కోశాధికారిగా పూల సంతోష్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఆయన, గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సమన్వయంమహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టమైన గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిమజ్జనం రోజున భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా, భక్తులకు అసౌకర్యం లేకుండా అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పోలీస్, మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. ఐక్యతకు ప్రతీకగా గణేష్ ఉత్సవాలు పట్టణం ఎప్పటినుంచో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కలసి పండుగలను జరుపుకునే ప్రాంతంగా గుర్తింపు పొందిందని చైర్మన్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు కేవలం భక్తి కార్యక్రమాలకి పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. అందరూ కలిసిమెలిసి, సమైక్యతతో, ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగ సమయంలో యువత, నిర్వాహకులు ప్రత్యేక బాధ్యత తీసుకొని క్రమశిక్షణతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ తరపున పూర్తి సహకారంలి గణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అన్ని మండపాల దగ్గర పారిశుద్ధ్యం తదితర అంశాలపై మున్సిపల్ శాఖ ప్రత్యేక దృష్టి



సారిస్తుందని మహమ్మద్ యూనుస్ తెలిపారు. ఉత్సవ కమిటీకి, గణేష్ మండపాల నిర్వాహకులకు మున్సిపల్ శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. పండగ సందర్భంగా పట్టణంలో పారిశుద్ధ నిర్వహణ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడం వంటి అంశాల్లో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల సహకారం తోనే పెద్దఎత్తున జరిగే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు. అలాగే ప్రతి వార్డు కౌన్సెలర్లు ఆయా వార్డుల్లో గణేష్ ప్రతిమలను ప్రతిష్టించే మడపాల నిర్వహకులకు, భక్తులకు అందుబాటులో ఉంటూ, సహకరించాలని కోరారు. బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలిలి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తి, ఆనందంతోపాటు సామాజిక బాధ్యత కూడా ఉండాలని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, శాంతిభద్రతలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా, ప్రశాంతంగా జరగాలని పలువురు ఆకాంక్షించారు. పట్టణ ప్రజలందరూ పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మంకల్ సుభాష్, మురళీకృష్ణ గౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నామ రవికిరణ్ గుప్తా, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,కౌన్సెలర్లు పాండు, అప్పం శ్రవణ్, బొగ్గుల సంతోష్‌లి మరియు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా కాదు. బూటకపు మేళా!

కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జాబ్ మేళా అనే బూటకపు నాటకం

జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పక్కన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్

వార్త దీపిక న్యూస్ :

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యేపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే 19వ తేదీన 'జాబ్ మేళా' పేరుతో బూటకపు నాటకానికి తెరతీశారని కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కోదాడలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై ధ్వజమెత్తారు.కోదాడ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఒక విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నానని, జాబ్ మేళాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే జాబ్ మేళాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ మోసాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా, ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టడానికే ఈ జాబ్ మేళా ని ఫ్యాక్టరీల్లో రోజువారీ కూలీ పనులను రూ.10 వేల నుంచి రూ.15 వేల జీతాలమోసం చేస్తు న్నారని విమర్శించారు. ఎన్నో సర్థానిక నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో ప్రజలకు వెల్లడించాలని బొల్లం మల్లయ్య యాథాయి గ్రామ కార్యదర్శి వరకు ప్రభుత్వ అధికారులను వినియోగించడం దారుణమని అన్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకునే అధికారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎందుకు ఊడిగం చేయాలని ప్రశ్నిం చారు. సింగరేణి సంస్థ CSR ఫండ్స్ నిధులతో కార్యక్రమం నిర్వహిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు.గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగులు హాజరైతే కేవలం 300 మందికే ఆఫర్ లెటర్లు ఇచ్చారని, అందులో 100 మంది కూడా నియామకం కాలేదని పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే గత జాబ్ మేళాలో ఎంతమందికి, ఏయే కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చారో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఒక్క మన్న రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ప్రశ్నించారు. పకోడీలు వేసుకోవడం, బజ్జీలుకూలీ పనులకు పంపడాన్ని ఏమనాలని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖలో 300 లష్కర్ పోస్టులను ఒక్కొక్కటి రూ.3 లక్షల చొప్పున అమ్ముకున్నారని, స్థానికులకు అవకాశాలు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కోదాడ పట్టణాన్ని శుభ్రం చేయడానికి 70 మంది మున్సిపల్ కార్మికులను పనిలోకి తీసుకుని, వారి వద్ద తలా రూ.2 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఇప్పుడు వారికి కనీసం జీతాలు ఇవ్వకుండా రోడ్డున పడేసి తీవ్ర నిరాశకు గురిచేశారని అన్నారు. కోదాడలో (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పేరుతో నాణ్యత లేని పైపులు వేసి కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. కాల్వల్లో రైతులకు సాగునీరు అందడం లేదని, కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్షలు నిర్వహించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయ కులు తమ అవినీతిని, వైఫల్యా లను దాచుకోవడానికి ఆడత, నిరుద్యో గులు గమనించాలని, వారి మాయ మాటలకు మోసపోవద్దని మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కోదాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్, అనంతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ చీమ నరేష్, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, కోదాడ పట్టణ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, నడిగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల ఆంజనేయులు గౌడ్, కోదాడ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట కిరణ్ కుమార్, పిట్టల భాగ్యమ్మ, కోదాటి కృష్ణయ్య, హనుమానాయక్, పి. వీరయ్య, కరీం, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి గాలింపు రంగంలోకి డాగ్ స్క్వాడ్స్

తాండూర్ సెప్టెంబర్ 15, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ పట్టణంలో పోలీసు వారు అక్రమ రవాణా అనుమానంతో గంజాయిని శోధించేందుకు డాగ్ స్క్వేర్స్ రంగంలోకి దింపి, అనేక దుకాణాలు చించలి రోడ్డు వైపు,ఇంద్రనగర్ వైపు, సాయిపూర్ వైపు.అనేక దుకాణాల్లో, పాన్ డబ్బాలలో వెతికించడం జరిగింది.



మోది జన్మదినం సందర్భంగా నెలరోజులపాటు సేవా కార్యక్రమాలు

ఈ నెల 17 నుండి అక్టోబర్ 17 వరకు 25 రకాల సేవా కార్యక్రమాలు

మాజీ ఎమ్మెల్యే కే. ఎస్ రత్నం

వికారాబాద్, సెప్టెంబర్ 15, వార్త దీపిక న్యూస్ :

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లాలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ నేను సైతం సేవలో కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. మోడీ 25 ఏళ్ల ప్రజా సేవకు కృతజ్ఞతగా 25 రకాల ప్రత్యేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు సందర్శించడం, ప్లాస్టిక్ రహిత సమాజం పై అవగాహన, మహిళల ఆరోగ్యం, అవయధాన ప్రతిజ్ఞ, నీటి సంరక్షణ, క్రీడలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన,తదితర 25 రకాల సేవ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఖ.రమేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేఅని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామని స్పష్టత చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావడమే బిజెపి లక్ష్యం అన్నారు మోదీ నిరంతర ప్రజాసేవకు గుర్తింపుగా నిర్వహిస్తున్న 25 సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు తమ వంతు సాధ్యమైన కార్యక్రమాన్ని ఎంచుకొని సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు యువత మహిళలు పార్టీ కార్యకర్తలతో పాటు రాజకీయతర ప్రముఖులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి జిల్లా సేవా సంకల్ప కన్వీనర్ వివేకనంద రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, పటేల్ విజయ్, బంటారంభద్రేశ్వర్, నాగారం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



మహిళ ఉద్యోగులకు ఉన్నతాధికారి వేదింపు

అసభ్యంగా మాట్లాడిన కీచకులు పిర్యాదు చేసిన ఫలితం శూన్యం

సంగారెడ్డి, సెప్టెంబర్ 15, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కలెక్టరేట్ లో మహిళల ఉద్యోగుల పట్ల కీచకులు వేదిస్తున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిపిఓ ఆఫీస్ ఏవో దుర్గాప్రసాద్ మాట్లాడటం సరి కాదని మహిళ ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని మహిళ ఉద్యోగులు మండిపడ్డారు. మహిళ అని చూడకుండ కీచకుడు మాట్లాడిన మాటలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఎన్ని సార్లు చేసిన ఫలితం శూన్యంగా ఉ ఉంది. అతనిపై చర్యలు తీసుకోవాలని మహిళ ఉద్యోగులు పెద్ద ఎత్తున డిపిఓ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ విషయంపై అధికారులు ఎట్ల స్పందిస్తారో అప్పటి వరకు వేచి చూడాల్సిందే..?





TGTEL/26/A5513 వార్త దీపిక

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి





విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేయాలి

ప్రజలకు మరింత చేరువయ్యేలా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి

జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కలెక్టర్ ప్రత్యేక చొరవ అభినందనీయం

జనగామ, , సెప్టెంబర్ 15, వార్త దీపిక న్యూస్ :

సమగ్ర జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు దిశా కమిటీ ఛైర్పర్సన్ కడియం కావ్య

జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ ఛైర్పర్సన్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ ఛైర్పర్సన్ కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, దిశా కమిటీ సభ్యురాలు కేసిరెడ్డి మాధవి, దిశా కమిటీ సభ్యులు బక్క శ్రీను, కొర్ర వెంకటేష్ నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ (స్టేషన్) మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను ఈ సమావేశంలో వివరించారు. విద్యా శాఖకు సంబంధించి జిల్లాలో 15 పీఎం శ్రీ పాఠశాలలు, 5 మోడల్ పాఠశాలలు, ఒక సోషల్ వెల్ఫేర్ పాఠశాల, 5 జెడ్పీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి 84 పనులకు పరిపాలనా అనుమతులు లభించగా, 74 పనులు కొనసాగుతున్నాయని, 2026 పదో తరగతి ఫలితాల్లో జిల్లా 97.66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు సమావేశంలో వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరును సమీక్షిస్తూ, జిల్లాలో 693 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని డీడబ్ల్యూఓ వివరించగా, సొంత భవనాలు లేని కేంద్రాలకు భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎల్ఎం ద్వారా సీసీ రోడ్లు, అగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు చేపడుతున్నట్లు డీఆర్డీఓ తెలిపారు. జిల్లాకు మూడు అగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరయ్యాయని, 12 మండల సమాఖ్యలకు 12 బస్సులు కేటాయించినట్లు వెల్లడించారు. డీడీయూ-జీకేవై, ఎన్ఎస్ఏపీ, ఆర్సెటీ, తదితర పథకాల అమలుపై కూడా వివరించారు. పీఎంకేఎస్వై--2.0 కింద వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్రంలో జిల్లా 15వ స్థానంలో ఉందని, 52 ఫామ్ పాండ్స్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. హెచ్హెచ్టీఎల్, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణంలో కూడా జిల్లా రాష్ట్రంలో ఉన్నత స్థానం సాధించినట్లు వివరించారు. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో స్వామిత్వ పథకం, జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలను పంపాలని ఎంపీ అధికారులకు సూచించారు. కాలువల మరమ్మతులు, పునరుద్ధరణ, చెరువుల పూడికతీత పనులకు 1.90 లక్షల ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలో 68 చెరువులు నింపినట్లు నీటి పారుదల శాఖ అధికారి వివరించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి పీఎం కిసాన్, రైతు భరోసా కింద 184438 మంది రైతుల ఖాతాల్లోకి 23337.73 లక్షలను జమ చేసినట్లు డీఏఓ వివరించారు. రైతు బీమా, జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్), ఎన్ఎఫ్ఎస్ఎన్ఎం, ఎన్ఎంఈఓ, తదితర పథకాల అమలుపై వివరించారు. జిల్లాలో భూసార పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారో? భూసారాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచించగా, మట్టి ఆరోగ్య నమూనాల సేకరణ, రసాయనాల వినియోగ నియంత్రణ గురించి వివరణ ఇవ్వగా, పారా క్వాట్ వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎంపీ సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ఎన్ఏడీసీపీ, ఎన్ఎల్ఎం పథకాల కింద 10 మెట్రిక్ టన్నుల పశు గ్రాస విత్తనాల పంపిణీ, 1,500 పాలిచ్చే పశువుల లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు డీవీహెచ్ఓ తెలిపారు. కృత్రిమ గర్భధారణ, గోపాల మిత్ర, పశు మిత్ర సేవలు, పాల ఉత్పత్తి, పాల సేకరణ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. మత్స్య శాఖకు సంబంధించి పీఎంఎంఎస్వై కింద చేపల రిటైల్ అవుట్ లెట్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాల పంపిణీ, తదితర అంశాలపై మత్స్య శాఖ అధికారి వివరించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ, హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల అమలు, ఇతర ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని డీఎంహెచ్ఓ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారి--163లో మిస్సింగ్ సర్వీస్ రోడ్ల నిర్మాణ పురోగతిపై నేషనల్ హైవేస్ అధికారుల ద్వారా వివరణ అడిగి తెలుసుకున్నారు. రాఘవాపురం వద్ద వర్షపు నీరు జాతీయ రహదారిపై నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చాగల్, ఘనపూర్, పెద్దపెండ్యాల ప్రాంతాల్లో నిర్మించిన సైడ్ డివైడర్లు ఉపయోగకరంగా లేవని పేర్కొని, వాటిని సరిచేయాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు

జిల్లాలో మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే అమలు చేస్తున్న కార్యక్రమాలతో పాటు మరిన్ని వినూత్న ఆలోచనలను ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. కొత్త కార్యక్రమాలను కేవలం ప్రారంభించడమే కాకుండా, వాటి ప్రయోజనాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా సమర్థవంతమైన అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధి, విద్యా రంగ బలోపేతం కోసం జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారు. అనంతరం దిశా కమిటీ సభ్యురాలు మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణను మరింత ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు యంత్ర పరికరాలు అందుబాటులోకి తీసుకురావడంతో సాగు ఖర్చులు తగ్గి, రైతుల ఉత్పాదకత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.అలాగే ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, సాగు విధానం, మార్కెటింగ్ అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, తదితర అంశాలను రైతులకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ దిశా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, కిరణ్ ప్రకాష్, మునిసిపల్ కమిషనర్లు రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన

ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట, సెప్టెంబర్ 15, వార్త దిపీక న్యూస్ :

సదాశివపేట పట్టణంలో నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోళ్ల ఆంజనేయులు కుమార్తె, అల్లుడు శ్రావణి--సందీప్ల కుమారుడి తొట్టెల కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, ఆ చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చి రెడ్డి ప్రేమానందంతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు.





భక్తులకు మహా ప్రసాదం

ఘనంగా వినాయక చవితి వేడుకలు

తాండూర్ సెప్టెంబర్ 15 వార్త దిపీక న్యూస్ :

తాండూర్ నగర వీధుల్లో వెలిసినటువంటి వినాయక మండపాలు భక్తులతో శోభాయమానంగా అనిపించింది స్వామివారి దర్శనం తీర్థప్రసాదాలు తర్వాత మహా ప్రసాదాన్ని ఏర్పాటు చేయడమైనది. ఇలాంటి మహా ప్రసాదాలు అనేక మంటపాల్లో ఏర్పాటు చేశారు సాయిపూర్ తాత గుడి దగ్గర, సీసీఐ కాలనీలో వెలిసినటువంటి వినాయక మండపాల దగ్గర మహా ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఆ వినాయకుని ఆశీర్వాదాలు తో పాటు ప్రసాదాన్ని కూడా నిర్వాహకులు అందజేస్తున్నారు. వీరికి అందరు నాయకులు శు భాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో

ఘనంగా వినాయక చవితి వేడుకలు









సంగారెడ్డి సెప్టెంబర్ 15, వార్త దిపీక న్యూస్ :

రాంమందిర్ వినాయక మండపం, వివేకానంద యూత్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం, ఐబీ యూత్ కాంగ్రెస్ గణేష్ మండపం, భరత్ సాయి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్న జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు, కాబోయే వధూ వరులు భరత్ సాయి రెడ్డి-పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన తొలి రోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా తొలుత రామ్ నగర్లోని రాంమందిర్ వద్ద కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి వీధుల గుండా ఊరేగింపుగా బ్రాహ్మణవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకువచ్చి రామ్ మందిర్లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రతిష్ఠించారు. అనంతరం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయి రెడ్డి పర్యవేక్షణలో గంజి మైదాన్లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి తొలి పూజల్లో పాల్గొన్నారు. రాంమందిర్ యువసేన సభ్యుడు దత్తు ఆధ్వర్యంలో రామ్ మందిర్లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన ప్రత్యేక పూజల్లోనూ జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అధ్యక్షతన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కూడా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కూన సంతోష్ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బైపాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తూర్పు భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భరత్ సాయి రెడ్డి, ఆయన కాబోయే సతీమణి పాలక్ పటేల్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984